# కేటీఆర్ పై అక్రమ కేసు...

# రాజకీయ కక్ష సాధింపే..

## బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ

**శామ్, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)**

ఫార్ములా - 1 ఈ కార్ రేసింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కుట్ర కేసును బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ.. కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమేనని విమర్శించారు. ఇలాంటి కుట్ర కేసుల వల్ల బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో



వేధిస్తోందని ధ్వజమెత్తారు. ఫార్ములా-1 ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు సవాలు విసిరిన కేటీఆర్‌కు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పలాయనం చిత్తగించిందని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో జైలు జీవితం గడిపిన రేవంత్ రెడ్డి దానికి ప్రతీకారంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు తెరలేపినాడని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ నియంత విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించి ఆయన పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కుట్ర కేసును తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ పిలుపునిచ్చారు.






## ఆదిత్య హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పూదరి శ్యామ్

### ఘనంగా సత్కరించిన హాస్పిటల్ యాజమాన్యం

**శామ్, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని గణేష్ టెంపుల్ ఎదురుగా గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య న్యూరో గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ జిల్లా చైర్మన్, వరల్డ్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ జిల్లా చైర్మన్, లక్ష్మి స్పోర్ట్స్ అధినేత పూదరి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యాధునిక హంగులతో.. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు కొత్తగూడెం వాసులకు అందించేందుకు ఆదిత్య హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. నిరుపేదలకు సైతం అందుబాటులో వైద్య సేవలు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం పూదరి శ్యామ్ కుమార్ ను మెమోంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది, పలువురి ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు సర్వేను పరిశీలించిన పల్లపు వెంకటేశ్వర్లు

**శామ్, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 19వ వార్డు ఇంచార్జ్ పల్లపు వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల యాప్ అందుబాటులోకి వచ్చిందని, ఇల్లు లేని వారికి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు సిబ్బంది చేస్తున్న సర్వేకు ప్రజలంతా సపోర్ట్ చేయాలని 19వ వార్డు ఇంచార్జ్ పల్లపు వెంకటేశ్వర్లు కోరారు. ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజా పాలన అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు సమస్యలు ఎదురవుతున్నావని, సొంత స్థలం ఉండి రిజిస్ట్రేషన్ లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.



## డంపర్ బోల్తా పడి కార్మికుడు మృతి

### నివాళ్లర్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**శామ్, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)**

మణుగూరు పి.కే ఓ.సి.పి-2లో మొదటి షిఫ్ట్‌లో డంపర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మూల్ చంద్(60) డంపర్ బోల్తా పడడంతో ప్రమాదవశాత్తు గురువారం మృతిచెందాడు. వారు ఈ మధ్యనే జీ.కే,ఓ.సి.పి నుండి డిప్యూటేషన్ మీద పీ.కే, ఓ.సి.పి-2 మణుగూరుకు వెళ్లారు. వారికి భార్య ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వారి పార్థివదేహాన్ని మణుగూరు నుండి చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్‌లో వారి నివాసంకు తీసుకురాగా, వారి కుటుంబాన్ని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పరామర్శించారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ జరిగిన ఘటనపై డైరెక్టర్లతో మాట్లాడడం జరిగింది. మూల్ చంద్ ఆత్మకు శాంతి కలగాలనివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా తరఫున తెలియపరిచారు, వారికి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్‌ని త్వరగా వచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు.